
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జూలై 2013



**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్**

# ప్రపంచమునకు నేడు అగ్రగాములు అవసరము

అనేకులకు, 1847 యొక్క అగ్రగాముల దూర ప్రయాణము నావూ, కర్ట్‌లాండ్, ఫార్‌వెస్ట్, లేక న్యూయార్క్ వద్ద ప్రారంభము కాలేదు, బదులుగా దూరాన ఉన్న ఇంగ్లండ్, స్కాట్‌లాండ్, స్కాండినేవియా, లేక జర్మనీలో ప్రారంభమైంది. కుటుంబము, స్నేహితులు, సౌకర్యము, మరియు భద్రతను వదిలివెళ్ళుటకు వారి తల్లితండ్రులను ప్రేరేపించిన సాహసోపేతమైన విశ్వాసమును చిన్న పిల్లలు పూర్తిగా గ్రహించలేకపోయారు.

ఒక చిన్న బిడ్డ ఇలా అడగవచ్చు, "అమ్మా, మనము ఇల్లు విడిచి ఎందుకు వెళుతున్నాము? మనము ఎక్కడికి వెళ్ళుచున్నాము?"

"ప్రశస్తమైన బిడ్డా, మాతో రా; మన దేవుని యొక్క పట్టణమైన, సీయోనుకు మనము వెళ్ళుచున్నాము."

ఇంటి యొక్క భద్రత మరియు సీయోను యొక్క వాగ్దానము మధ్య బలమైన అట్లాంటిక్ యొక్క ఉగ్రమైన, ప్రమాదకరమైన నీళ్ళు ఉన్నాయి. ఆ వినాశకరమైన దాటవేతలందు మానవ హృదయమును చిక్కుకున్న భయమును ఎవరు వర్ణించగలరు? ఆత్మ యొక్క మౌన గుసగుసల చేత ప్రేరేపించబడి, సాధారణమైనదే కాని నిలకడయైన విశ్వాసము చేత ఆమోదించబడి, ఆ అగ్రగామి పరిశుద్ధులు దేవునియందు నమ్మకముంచారు మరియు వారి ప్రయాణములో నౌకాయానము ఏర్పాటు చేసారు.

చివరకు వారు నావూ సమీపించారు కాని కాలిబాటలో కష్టములు ఎదుర్కొనుటకు మరలా ప్రయాణించారు. నావూ నుండి సాల్ట్‌లేక్ సిటీకి వెళ్ళు దారి పొడవునా మహర్షుల సమాధిరాళ్ళు మరియు రాతితో గుర్తించబడిన సమాధులున్నాయి. కొందరు అగ్రగాములు చెల్లించిన వెల అటువంటిది. వారి శరీరములు శాంతియందు సమాధి చేయబడినవి, కాని వారి పేర్లు ఎప్పటికీ జీవిస్తున్నాయి.

అలసిపోయిన ఎద్దులు మెల్లగా, వికారముగా నడిచాయి, చేతి బండ్ల చక్రములు కీచుమన్నవి, సాహసముగల పురుషులు శ్రమపడ్డారు, యుద్ధ భేరీలు మ్రోగాయి, మరియు తోడేళ్ళు అరిచాయి. కాని విశ్వాసము చేత ప్రేరేపించబడిన మరియు తుఫానుచేత తరమబడిన అగ్రగాములు ముందుకు కొనసాగారు. తరచుగా వారు పాడారు:

> రండి, రండి, పరిశుద్ధులారా, పనులు లేదా శ్రమ భయం
> లేదు;
> కాని సంతోషముతో మీ దారిని వెళ్ళుము.
> ఈ ప్రయాణము మీకు కష్టముగా కనిపించినప్పటికిని,
> కృప మీ రోజుగా ఉండాలి. . . .
> అంతా సవ్యముగా ఉండును![1]

ఈ అగ్రగాములు ప్రభువు యొక్క మాటలను గుర్తుంచుకున్నారు: "నా జనులు అన్ని విషయములందు పరీక్షించబడాలి, ఆవిధంగా వారు నేను వారి కొరకు ఉంచిన మహిమను, సీయోను యొక్క మహిమను కూడ స్వీకరించుటకు సిద్ధపడియుంటారు."[2]

గడిచే కాలము మన జ్ఞాపకాలను మసకబార్చును మరియు పేర్లు లేని సమాధుల జాడను వెనుక విడిచి, బాధ యొక్క మార్గము గుండా నడిచిన వారికొరకు మన ప్రశంసను తగ్గించివేస్తుంది. కాని నేటి సవాళ్ళు ఏమిటి? ప్రయాణించుటకు రాళ్ళ రోడ్లు లేవా, ఎక్కవలసిన గరుకైన కొండలులేవా, దాటవలసిన అగాధములు లేవా, మండుటకు జాడలు లేవా, రేవులకు నదులు లేవా? లేక మనల్ని ముంచువేయుటకు భయపెట్టు అపాయములనుండి దూరముగా మనల్ని నడిపించుటకు మరియు సీయోను యొక్క భద్రతకు మనల్ని నడిపించుటకు ఆ అగ్రగామి ఆత్మ యొక్క అవసరము ప్రస్తుతము చాలా ఉన్నదా?

రెండవ ప్రపంచయుద్ధము ముగింపునుండి దశబ్దాములలో, నైతికత యొక్క ప్రమాణములు మరలా మరలా తగ్గించబడినవి. నేరాలు వేగముగా పెరుగుచున్నాయి; మర్యాద క్రిందకు జారినది. అనేకులు నిత్యత్వము యొక్క సంతోషములను త్యాగము చేయుచు, క్షణిక ఉత్తేజములను కోరుతూ, విపత్తు యొక్క పెద్ద రోలరు కోస్టర్‌పై ఉన్నారు. ఆవిధంగా మనము శాంతిని వదులుకొనుచున్నాము.

అనాగరికమైన ప్రపంచములో గ్రీకులు మరియు రోమన్లు అద్భుతంగా ఎలా విజయం సాధించారు మరియు ఆ విజయము ఎలా ముగిసింది—వారి వినాశనమునకు అశ్రద్ధ మరియు పిరికితనము వారిని ఎలా జయించిందో మనము మరచిపోతాము. చివరకు, వారు స్వాతంత్ర్యము కోరిన దానికంటె ఎక్కువగా, వారు భద్రతను మరియు సౌకర్యముగల జీవితమును కోరారు; మరియు వారు సౌకర్యము, భద్రత మరియు స్వాతంత్ర్యము—అన్నిటిని కోల్పోయారు.

సాతాను యొక్క భ్రమలకు లోబడకుము; బదులుగా సత్యము కొరకు స్థిరముగా నిలబడుము. ఆత్మ యొక్క తృప్తి చెందని కోరికలు అనుభూతి మరియు తప్పు యొక్క పులకరింతల మధ్య సంతోషము కొరకు ఎప్పటికి ముగియని అన్వేషణ చేత తీర్చబడదు. తప్పు సుగుణమునకు ఎన్నడూ నడిపించదు. ద్వేషము ఎన్నడూ ప్రేమను హెచ్చింపదు. పిరికితనము ఎన్నడూ ధైర్యమును ఇవ్వదు. అనుమానము ఎన్నడూ విశ్వాసమును ప్రేరేపించదు.

పవిత్రత, నిజాయితీ, మరియు దేవుని ఆజ్ఞలకు విధేయతను ఎగతాళి చేయు అవివేకుల యొక్క వెక్కిరింపును మరియు విసుగు కలిగించు వ్యాఖ్యలను ఎదురించుట కొందరు కష్టమైనదిగా కనుగొంటారు. కాని ప్రపంచము ఎప్పటికీ సూత్రమునకు నిబద్ధతను చిన్నబుచ్చదు. ఒక ఓడను కట్టమని నోవహు నియమించబడినప్పుడు, అవివేక జనులు మేఘములేని ఆకాశమును చూచి వర్షము వచ్చే వరకు—వెక్కిరించారు మరియు పరిహసించారు.

అటువంటి ఖరీదైన పాఠములను మనము మరలా, మరలా నేర్చుకోవాలా? కాలములు మారును కాని సత్యము ఎల్లకాలముండును. గత అనుభవములనుండి ప్రయోజనము పొందుటకు మనము విఫలమైనప్పుడు, వారి సమస్త హృదయ వేదన, బాధ, మరియు వేదనతో వాటిని మరలా చేయుటకు మనము వశము చేయబడతాము. రక్షణ ప్రణాళిక యొక్క చక్కదనాన్ని తిరస్కరించిన సర్పమునకు బదులుగా దానిని ఏర్పాటు చేసిన మన ప్రభువు—ఆది నుండి అంతము వరకు ఎరిగిన ఆయనకు లోబడుటకు మనకు వివేకము లేదా?

ఒక అగ్రగామిని "ఇతరులు వెంబడించుటకు మార్గమును సిద్ధపరచుటకు లేక తెరచుటకు ముందుగా వెళ్ళు ఒకరిగా"[3] ఒక నిఘంటువు నిర్వచించును. ఒక ప్రాచీన తరము యొక్క అగ్రగాములను చిత్రీకరించిన ఉద్దేశము యొక్క ధైర్యము మరియు దృఢత్వమును మనము ఎలాగైనా ప్రోగుచేయగలమా? నిజానికి మీరు, నేను అగ్రగాములుగా ఉండగలమా?

మనము ఉండగలమని నాకు తెలుసు. ఓహ్, ప్రపంచమునకు నేడు అగ్రగాములు ఎంత అవసరము!

వివరణలు
1. "Come, Come, Ye Saints," *Hymns,* no. 30.
2. సిద్ధాంతము మరియు నిబంధనలు 136:31.
3. *Oxford English Dictionary, 2nd ed.* (1989), "pioneer."

---

**ఈ సందేశము నుండి బోధించుట**

గృహబోధకులు "హెచ్చరించాలి, విశదపరచాలి, పురికొల్పాలి, మరియు బోధించాలి, మరియు క్రీస్తు వద్దకు రమ్మని అందరిని ఆహ్వానించాలి" (సి మరియు ని 20:59). మీరు దర్శించువారికి అధ్యక్షులు మాన్‌సన్ యొక్క సందేశములో ఉన్న హెచ్చరికలు మరియు ఆహ్వానములను ప్రత్యేకించి చూపుటకు ఆలోచించుము. నీతిగల మాదిరులను గుర్తించి, అనుసరించుటకు, మోసములను తప్పించుకొనుటకు, మరియు ఇతరుల తప్పుల నుండి నేర్చుకొను విధానములను వారితో చర్చించుటకు మీరు కోరవచ్చు. మీరు బోధించువారు నేడు అగ్రగాములుగా ఎలా ఉండగలరో అడుగుము.

ఈ సంచిక యొక్క 62 వ పేజీలో జాడల క్రమములపై చదువుట ద్వారా అగ్రగాములను గూర్చి నేర్చుకొనుటకు పిల్లలు ఆనందించవచ్చు.

## యువత

### విశ్వాసము చేత నడిపించబడ్డారు

**మ్యాగి ఎర్ల్ చేత**

ఈ రచయిత్రి ఉత్తర కరోలినా, అమెరికాలో నివసిస్తున్నారు. అమెరికా, నెబ్రస్కా, వింటర్ క్వాటర్స్ వద్ద నేలపై నడుచుటను నేను ఎన్నడూ మరచిపోను, సంవత్సరాల క్రితం అక్కడ అగ్రగాములు నివసించారు. దాదాపు దేవాలయము వెలుపల నేను చూచునట్లుగా, నేల పరిశుద్ధమైనదిగా భావించబడింది.

నా చూపును మసకబారుస్తూ, నా కళ్ళు కన్నీళ్ళతో నింపబడినవి. ఒక శిల్పమును నేను చూసాను కాని ఆకారములను గుర్తించలేకపోయాను. నా కన్నీళ్ళను తుడుచుకొన్నప్పుడు, ఒక స్త్రీ, పురుషుని చూసాను, వారి ముఖములు విచారముతో నిండియున్నవి. నేను దగ్గరగా చూచినప్పుడు, వారి పాదముల వద్ద సమాధిలో ఒక పసిబిడ్డ పడుకొనియున్న రూపమును నేను చూసాను.

ఈ దృశ్యము అనేక భావావేశములతో నన్ను నింపింది: విచారము, కోపము, కృతజ్ఞత, మరియు సంతోషము. ఆ పరిశుద్ధులు అనుభవించిన బాధను తీసివేయాలని నేను కోరాను, కాని అదే సమయములో సువార్త కొరకు వారు త్యాగము చేసిన దాని కొరకు నేను కృతజ్ఞత కలిగియున్నాను.

పరలోక తండ్రి తన బిడ్డలకు సువార్తను ఇచ్చి, వారికి ఇష్టమైనట్లుగా దానిని చేయుటకు వారికి కర్తృత్వమును అనుమతిస్తారని గ్రహించుటకు వింటర్ క్వాటర్స్ వద్ద నా అనుభవము నాకు సహాయపడింది. ఆ బిడ్డ యొక్క తల్లిదండ్రులు సులభమైన గమనము తీసుకొనుటకు ఎన్నుకొనియుండవచ్చు. వారి బిడ్డను సమాధి చేయుట దాని అర్ధమైనప్పటికిని ప్రవక్తను వెంబడించుట మరియు సువార్త జీవించుట ఈ అగ్రగాములకు అవసరమయ్యెను. కాని వారు సువార్తను వారి జీవితాలలోనికి తీసుకొనుటకు ఎన్నుకొన్నారు మరియు వారి సవాళ్ళను అంగీకరించారు. సువార్తకు పరిశుద్ధుల సమర్పణ మరియు ముందుకు త్రోసుకొనిపోవుటకు వారి తీర్మానము విశ్వాసము మరియు నిరీక్షణ ద్వారా నడపబడినవని నేను నేర్చుకున్నాను—ఒక ప్రకాశవంతమైన భవిష్యత్తు కొరకు నిరీక్షణ మరియు ప్రభువు వారిని ఎరుగునని, వారి బాధను తగ్గించునవే విశ్వాసము.

## పిల్లలు

### ఒక అగ్రగామిగా ఉండుము

ఒక అగ్రగామి అనగా ఇతరులు వెంబడించుటకు మార్గమును చూపు వారెవరైనా అని అధ్యక్షులు మాన్సన్ అన్నారు. సరియైన దాని కొరకు నిలబడుటకు, మీ సమాజములోని ఇతరులకు మరియు మీ కుటుంబములో ఒక అగ్రగామిగా ఉండుటకు మీరేమి చేయగలరు?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Translation of *First Presidency Message, July 2013* యొక్క అనువాదము, Telugu. 10667 421.

# సువార్తను బోధించుట మరియు నేర్చుకొనుట

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు* **reliefsociety.lds.org** *వెళ్ళుము.*

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

యేసు క్రీస్తు ఒక ప్రవీణుడైన బోధకుడు. ఆయన "సమూహములలో స్త్రీలకు, మరియు వీధులలో మరియు సముద్రతీరమున, బావివద్ద మరియు వారి ఇండ్లలలో వ్యక్తులకు బోధించినప్పుడు" ఆయన మన కొరకు మాదిరిని ఉంచారు. ఆయన వారి పట్ల ప్రేమగల దయను చూపించారు, వారిని, వారి కుటుంబ సభ్యులను స్వస్థపరిచారు."[1]

ఆయన మార్త, మరియలకు బోధించారు మరియు "ఆయన శిష్యులుగా మారి, రక్షణలో పాలుపంచుకొనమని వారిని ఆహ్వానించారు, ఆ ఉత్తమమైనది (లూకా 10:42) వారి యొద్దనుండి తీసివేయబడదు."[2]

మన కడవరి దిన లేఖనములలో, "రాజ్యము యొక్క సిద్ధాంతమును ఒకరినొకరము బోధించుటకు" ప్రభువు మనకు ఆజ్ఞాపించారు (సి మరియు ని 88:77). సిద్ధాంతమును బోధించుట, మరియు నేర్చుకొనుటను గూర్చి, ప్రాథమిక ప్రధాన అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు, చెరిల్ ఎ. ఎస్ప్లిన్ అన్నారు, "సువార్త యొక్క సిద్ధాంతములను పూర్తిగా గ్రహించుటను నేర్చుకొనుట జీవితకాల ప్రక్రియ మరియు 'ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ, సూత్రము వెంబడి సూత్రము, ఇచ్చట కొంత మరియు అచ్చట కొంత' (2 నీఫై 28:30) వచ్చును."[3]

మనము నేర్చుకొని, అధ్యయనము చేసి, మరియు ప్రార్థన చేసినప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క శక్తితో మనము బోధించినప్పుడు, ఆయన మన సందేశమును "నరులు (మరియు స్త్రీలు) యొక్క సంతానము యొక్క హృదయములకు" (2 నీఫై 33:1 ) కొనిపోవును.

### *లేఖనముల నుండి*

ఆల్మా 17:2–3; 31:5; సిద్ధాంతము మరియు నిబంధనలు 42:12–13; 84:85

### *మన చరిత్ర నుండి*

స్త్రీలుగా మనము గృహము మరియు సంఘములో బోధకులుగా ముఖ్యమైన పాత్రను కలిగియున్నామని మన గత ప్రవక్తలు మనకు గుర్తు చేసారు. 1979 సెప్టెంబరులో, అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ (1895–1985), "సహోదరి లేఖనముల పండితులు," కావాలని మనల్ని అడిగారు. ఆయన అన్నారు: "లేఖనముల పండితులు కండి—ఇతరులను తగ్గించుటకు కాదు, కాని వారిని పైకెత్తుటకు! అన్నిటికంటె, పోషించుట మరియు బోధించుటను ఎక్కువగా చేయు స్త్రీలు మరియు తల్లుల కంటె సువార్త యొక్క సత్యములను (వారి అవసరముగల క్షణములందు వారు పిలిచే) 'దాచుకొను' గొప్ప అవసరత ఎవరికున్నది?"[4]

మనమందరము బోధకులము మరియు నేర్చుకొనువారము. మనము లేఖనములనుండి మరియు మన జీవిస్తున్న ప్రవక్తలనుండి మాటలను బోధించినప్పుడు, మనము ఇతరులు క్రీస్తునొద్దకు వచ్చుటకు సహాయపడగలము. అర్ధవంతమైన ప్రశ్నలను అడుగుట మరియు తరువాత నేర్చుకొనుట ద్వారా నేర్చుకొను ప్రక్రియలో మనము ఒడంబడిక చేసుకొన్నప్పుడు, మన వ్యక్తిగత అవసరాలను తీర్చు జవాబులను మనము కనుగొనగలము.

**వివరణలు**

1. నా రాజ్యములోని కుమార్తెలు: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము (2011).
2. నా రాజ్యములోని కుమార్తెలు, 4
3. Cheryl A. Esplin, "Teaching Our Children to Understand," *Liahona* and *Ensign*, May 2012, 12.
4. నా రాజ్యములోని కుమార్తెలు: లో స్పెన్సర్ డబ్ల్యు. కింబల్.

### *నేనేమి చేయగలను?*

1. మంచి బోధకురాలిగా ఉండుటకు నేనేవిధంగా సిద్ధపడగలను?
2. నేను కావలికాయు సహోదరీలతో నా సాక్ష్యమును నేను పంచుకొనగలనా?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12.
Translation of *Visiting Teaching Message, July 2013* యొక్క అనువాదము, Telugu. 10667 421